## క్లుప్తంగా

### నేటి నుంచి అంకాలమ్మ దేవత జాతర

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మ గూడూరులో వెలసిన అంకాలమ్మ ఆలయంలో ఈనెల 13వ తేదీ నుంచి జాతర ప్రారంభమవుతుందని ఆలయ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 16వ తేదీన జాతర సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బండలాగుడు పోటీలను ప్రారంభిస్తారన్నారు. అదేరాత్రి 8 గంటలకు సీతారాముల, పార్వతీపరమేశ్వరుల కల్యాణం ఉంటుందన్నారు. 20వ తేదీన అన్నదాన కార్యక్రమం, రాజంపేట వారిచే ఆర్కెస్ట్రా కార్యక్రమం ఉంటుందన్నారు. అదేరోజు రాత్రి అంకాలమ్మతల్లి కంకణం విప్పే కార్యక్రమం ఉంటుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జాతరను విజయవంతం చేయాలని వారు కోరారు.

### తాగునీటి ఎద్దడి లేకుండా చూడండి

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి నీటి సరఫరా సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నీటి సరఫరా సిబ్బందికి ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. పైపులైన్ లీకేజీలు లేకుండా చూడాలన్నారు. నీటి సరఫరా విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించినా ప్రజలకు అందుబాటులో లేకపోయినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నీటి సరఫరాలో ఇబ్బందులు ఉంటే 8885105246, 08568-295018 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు. ప్రజలు కూడా నీటి వృథా కాకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. అక్రమ కొళాయిలను గుర్తించి రెగ్యులర్ చేయించాలన్నారు.

### 'నేడు గడప గడపకు మన ప్రభుత్వం'

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని పి.వెంకటాపురం గ్రామంలో గురువారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి ఎం.సురేంద్రనాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

### దివ్యాంగ చిన్నారులకు దుస్తుల పంపిణీ



దివ్యాంగ చిన్నారికి దుస్తులను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం, తదితరులు

వేంపల్లె : దివ్యాంగ చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసినట్లు ఐఈఆర్టీ యశోధ తెలిపారు. బుధవారం స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రంలో కడప సెహత్ మండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఉర్దూ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఖాజా పర్వీన్ హాజరై మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులకు దుస్తులతోపాటు రంజాన్ పండుగ సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సెహత్ మండ్ ఫౌండేషన్ చైర్మన్ నిజాముద్దీన్, సంఘమిత్ర ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, డాక్టర్ షాహిన్, సీఆర్పీ ప్రకాష్‌రెడ్డి, అబ్దుల్ ఖాదర్, సీజీవీ సుజాత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకూ సంక్షేమ లబ్ధి

**కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి**


వేంపల్లె : వీరన్నగట్టుపల్లెలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేంపల్లె : గతంలో ఎన్నడూలేని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది రూపాయల లబ్ధి చేకూరుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం వేంపల్లె మండలం వీరన్నగట్టుపల్లె గ్రామంలో ఎంపీ పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్ద ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. ఇంటి వద్దకే పింఛన్, రేషన్, ఇతర సంక్షేమ పథకాలు అందుతున్నాయా, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దకు వస్తున్నారా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అడుగడుగునా ప్రజలు ఎంపీకి స్వాగతం పలుకుతూ మహిళలు హారతులు పట్టారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలంటే రాష్ట్రానికి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. అప్పుడే ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. అనంతరం ఆయన అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం గర్భిణులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందజేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం జరిపించారు. ముఖ్యంగా చాలామంది పింఛన్లు, రేషన్ కార్డులు, విద్యుత్, పొలాలకు వెళ్లే రోడ్లు, హౌసింగ్ తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన వివిధ సమస్యలపై అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించారు. వివిధ రకాల జబ్బులతో మంచంలో ఉన్న వృద్ధులను పలకరించి వారికి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, సర్పంచ్‌లు చలపతి, మునేష్, శ్రీనివాసులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు మునీర్‌బాషా, సల్మా, షబ్బీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణతేజ, కొండయ్య, దర్బార్, అంజి, హుస్సేన్ పీరా, చాను, బాబా, ప్రసాద్, గోపి, శ్రావణ్, పుల్లయ్య, మల్లయ్య, అజీమ్, హరినాథ, వెంకటేశ్వరుల, ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, ఏపీఎం బాలస్వామి, ఏపీఓ రఘునాథరెడ్డి, ఏఓ రాజేంద్రప్రసాద్, హెచ్ఓ రెడ్డయ్య, హౌసింగ్ ఏఈ సుబ్రమారెడ్డి, డీఈఈ శ్రీకాంత్, సీఐ గోవిందరెడ్డి, ఎస్ఐ రంగారావు, మండలస్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ రేషన్ పంపిణీ చేయాలి


మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటేశులు

పులివెందుల టౌన్ : రేషన్ బండిని ఇంటింటికీ వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని.. అలా కాకుండా ఇష్టానుసారంగా పంపిణీ చేస్తే ఉపేక్షించేది లేదని ఆర్డీఓ వెంకటేశులు ఎండీయూ ఆపరేటర్లకు సూచించారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డి అధ్యక్షతన రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎండీయూ ఆపరేటర్లు రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని ఏ లబ్ధిదారునికి ఇబ్బంది కలగకుండా ప్రవర్తించాలన్నారు. అవకతవకలకు పాల్పడిన వారిని తొలగించడం జరుగుతుందన్నారు. రేషన్‌కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని వారికి సూచించారు. రేషన్‌బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. నిత్యావసర సరులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. అనంతరం సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి మాట్లాడుతూ ఎండీయూ ఆపరేటర్లకు ఏవైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకొస్తే అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గోదాము డీటీ నాగరాజు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ గోవింద్ మోరే, రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో (రేపు) శుక్రవారం ఉదయం చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వి.ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణభేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్‌ఫెక్షన్‌తో మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే ఆసుపత్రిలో 24 గంటలు ఎండోస్కోపీ, కోలనోస్కోపీ పరీక్షలతోపాటు గ్యాస్ట్రబుల్ తీవ్రత తెలుసుకోవడం, చిన్నపిల్లలు నాణేలు, పిన్నులు, సూదులు, ముక్కలు మింగితే తీయడం జరుగుతుందని.. ఎసోఫజిల్ వెరిసెస్‌కు ఎండోస్కోనిక్ బాండిన చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 08568 286189, 9963170177 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి

వల్లూరు : గ్రామాల్లో తాగునీటి సమస్యలేకుండా చర్యలు చేపట్టాలని మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ సభా భవనంలో బుధవారం వైస్ ఎంపీపీ గంగయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు వెంటనే మంజూరు చేయాలన్నారు. అదే విధంగా జగనన్న లే అవుట్లలో ఖాళీగా వున్న ప్లాట్లను అర్హులకు కేటాయించాలన్నారు. తహసీల్దార్ అమరేశ్వరి మాట్లాడుతూ ఓటుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ జరుగుతోందని ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటును నమోదు చేసుకోవాలన్నారు. వాత్సల్య పథకం కింద పిల్లలకు నెలకు రూ.4 వేలు ఆర్థిక సాయం అందించడానికి అవకాశం వుందని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈఓపీఆర్‌డీ ప్రసాద్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామాల్లోని కూడళ్లలో మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. మండలంలోని వల్లూరు, తొల్లగంగనపల్లె గ్రామ సచివాలయాల్లో ఆధార్ సేవలు అందుబాటులో వున్నాయని, 0 నుంచి 6 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలకు ఆధార్ నమోదు చేయించుకోవాలని సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువగా వుందని, వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని పలువురు సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఘు, ఎంఈఓ లిల్లెమ్మ, ఏఓ సాయిజ్యోతి, ఏపీఓ పార్థసారథి, ఏపీఎం శైలజ, వైద్యాధికారి ప్రసన్నలక్ష్మి, పశు వైద్యాధికారి రవీంద్రారెడ్డి, ఏఈలు పవన్, ప్రతాప్‌రెడ్డి, ముజీబ్, డానియల్ జోషెఫ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

వేంపల్లె : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నాయకులు తెలిపారు. బుధవారం వేంపల్లెలో వారు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనాథలుగా ఉన్న బాల బాలికలు, వితంతువుల పిల్లలు, విడాకులు పొందిన తల్లిదండ్రుల పిల్లలు, ప్రాణాంత వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకే మిషన్ వ్యాత్సల్య పథకం కింద రూ.4వేలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.

## హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కవిత

చెన్నూరు : గిరిజన ప్రజలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కవిత తెలిపారు. బుధవారం మండలంలోని దౌలతాపురం యానాదికాలనీలోగల ప్రాథమిక పాఠశాలలో ఆమె న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి మాట్లాడారు. గిరిజన ప్రజలకు సంబంధించి అనేక చట్టాలు ఉన్నాయన్నారు. అందుకు సంబంధించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. గిరిజనులకు సంబంధించి ఫిర్యాదుల పరిష్కారం, న్యాయ సహాయం తదితర అంశాలను జడ్జి వివరించారు. అనంతరం ఒంటరియో సెకండరీ స్కూలు టీచర్స్ ఫెడరేషన్, కెనడా వారి ఆర్థికసాయంతో జన పరిషత్ సంస్థ ప్రెసిడెంట్ జోసెఫ్ చెప్పాలయ్య సహకారంతో విద్యార్థులకు 10 బెంచీలను వితరణగా అందజేశారు. పారా లీగల్ వలంటీర్ సురేష్, మండల విద్యాధికారి షర్మిలారాణి, జయరాజు, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించండి


జమ్మలమడుగు : గూడెంచెరువులో స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని ప్రతిఇంటికీ వెళ్లి వివరించాలని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిధిలోని గూడెంచెరువు గ్రామంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో ఆయన గ్రామ సర్పంచ్ నాగేశ్వరి అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి వారు ప్రభుత్వ పాలనలో సంతృప్తిగా ఉంటే వారి ఫోన్ తోనే మిస్డ్‌కాల్ ఇప్పించాలన్నారు. వారి అనుమతితో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను అంటించాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తిరిగి రావాలంటే ఆయన్ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతరెడ్డి, సంజీవరాయుడు, నాగేశ్వరరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి**

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : అధికారులు గ్రామాల్లో ఉన్న సమస్యలపై దృష్టి సారించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మైలవరం మండలంలోని అనంతరాయునిపేట, బోదుపల్లె గ్రామాల్లో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరాయునిపేటలో ఇటీవల వీచిన గాలులకు పొలాల్లో విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో ఇబ్బందిగా ఉందని రైతులు తెలిపారు. బోదుపల్లెలో నీటి సమస్య ఉందన్నారు. ఎమ్మెల్యే వారి సమస్యలను వెంటనే తీర్చాలని అధికారులకు సూచించారు. అనంతరం సంక్షేమపథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరాయునిపేటలో పుల్లారెడ్డి మరో 4 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్నయ్యరెడ్డి, నాగేశ్వరరెడ్డి, శివగుర్విరెడ్డి, మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, రామాంజనేయయాదవ్, వినయ్‌కుమార్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీకి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక**

జమ్మలమడుగు రూరల్ : మైలవరం మండలం పొన్నంపల్లె గ్రామంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన సుమారు 30 కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జమ్మలమడుగు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సర్పంచ్ నిరంజన్, బోబ్బురి నాగేంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన లంబు తిమోతి, లంబు దోరస్వామి, ఓబన్న, ప్రభాకర్, సువార్త, జాకోబు, పవన్, ఆకాష్, చందు, పోలయ్య, మోషె, ఓబులేసు, డింబు, డేవిడ్‌లతోపాటు మరో 15 కుటుంబాలు చేరాయి. కార్యక్రమంలో ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చేర్మన్ చాపాల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్వోప్లాంట్ ప్రారంభం**

కొండాపురం : మండలంలోని బ్రాహ్మణపల్లెలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి ఆర్వోప్లాంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మినరల్ వాటర్ ప్లాంట్ సౌకర్యాన్ని కల్పించామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్వేత, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు చింతారాజారెడ్డి, జి.విజయభాస్కర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు బి. శివారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, పెద్దిరెడ్డి, శేఖర్, ఆర్.హరినారాయణరెడ్డి, అల్లం సత్యం పాల్గొన్నారు.

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే**

ఎర్రగుంట్ల : మండలంలోని చిలంకూరు గ్రామంలో ముస్లింలకు ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పాతవూరులోని మసీద్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామంలోని ముస్లీం సోదరులు, నాయకులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి 16న పరీక్షలు

జమ్మలమడుగు : మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో సీట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి ఈనెల 16వ తేదీన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల కన్వీనర్ రామకృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకుని ఆదివారం ఉదయం 10 గంటలకు రామిరెడ్డిపల్లె రహదారిలో ఉన్న పాఠశాల వద్దకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు ఏ పాఠశాలలో అయితే దరఖాస్తులు చేసుకున్నారో ఆ గురుకుల పాఠశాలల వద్దకు పరీక్షలు రాయటానికి మాస్కులు ధరించి రావాలన్నారు.

## 'టీడీపీ నాయకులే అబద్ధాలు చెప్పిస్తున్నారు'

కమలాపురం : మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ నీలం ప్రమీలను టీడీపీ నాయకులే బెదిరించి అబద్ధాలు చెప్పిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు మహ్మద్‌సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నీలం ప్రమీల తన ఆరోగ్యం సరిగాలేనందున ప్రజలకు సేవ చేయలేక పోతున్నానని తానే స్వయంగా రాజీనామా చేసిందని, ఈ రాజీనామాను ఈనెల 11వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లందరూ ఏకగ్రీవంగా ఆమోదించారన్నారు. కౌన్సిల్‌లో తమకు 14 మంది కౌన్సిలర్లు ఉన్నప్పుడు 20వ వార్డు కౌన్సిలర్ రాజీనామా చేసినంత మాత్రాన ఏమీకాదని వారు ప్రశ్నించారు. నీలం ప్రమీల టీడీపీ నాయకుల బెదిరింపులకు భయపడి ఆమె మాట మార్చి తమపై అభాండాలు వేసిందన్నారు. ఆమె తన రాజీనామా పత్రంలో ఆమెనే స్వయంగా సంతకం పెట్టి నగర పంచాయతీ కార్యాలయంలో ఇచ్చిందన్నారు. టీడీపీ నాయకులు ఇకనైనా అబద్ధాలు మానుకుని నిజాలు మాట్లాడాలని వారు హితవు పలికారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు మస్తానయ్య, శివక్రిష్ణారెడ్డి, మర్రి సుబ్బన్న, దాసరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'జగనన్నే మా భవిష్యత్'కు అపూర్వ స్పందన


పులివెందులలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


జమ్మలమడుగులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ శివమ్మ


వీఎన్‌పల్లె : గంగిరెడ్డిపల్లెలో ప్రజలకు పథకాలను వివరిస్తున్న మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి


ఎర్రగుంట్లలో స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి


వల్లూరులో ప్రజలతో మాట్లాడుతున్న జిల్లా అధికార ప్రతినిధి కిషోర్ కుమార్


వేంపల్లెలో ప్రజలకు బ్రోచర్‌ను అందిస్తున్న మండల యూత్ కన్వీనర్ రవిశంకర్‌గౌడ్

పులివెందుల టౌన్ : పట్టణంలోని వెంకటాపురం సచివాలయం, ఎస్‌బీఐ కాలనీ సచివాలయం, పెద్దకొండప్ప కాలనీ సచివాలయాల పరిధిలలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని తెలిపారు. ప్రతి ఇంటికి వెళుతూ ప్రభుత్వ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్‌కు ప్రజల మొబైల్ నుంచి మిస్డ్ కాల్ ఇప్పించారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ప్రతి ఇంటి ముంగిట మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమాలలో జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడి రమణ, లక్ష్మీభార్గవి, ఖాదర్, కిశోర్, పురుషోత్తం, కాంతమ్మ, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, లిడ్ క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ రాజరాజేశ్వరి, మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జశ్వంత్‌రెడ్డి, మహి, కోళ్ల భాస్కర్, గుడ్డు రమణ, చలపతి, డేనియల్, సంపత్, రాజేష్, రమేష్, చందు, కనక, ప్రదీప్, బాషా, బ్యాటరీ ప్రసాద్, యార్వ వెంకటసుబ్బయ్య, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు : రాష్ట్రంలో అన్నివర్గాల అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ తెలిపారు. బుధవారం పట్టణంలోని 12వ వార్డులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మార్పల్ శ్రీను, 11వ వార్డు కౌన్సిలర్ పోచిరెడ్డిలతో కలసి ఆమె ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పోరెడ్డి మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 19వ వార్డులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే 18వ వార్డులో కౌన్సిలర్ గౌరీనాథ్, 17వ వార్డు ఇన్‌చార్జి బేపారి షామీర్‌ఆలీ, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

**కమలాపురంలో..**

కమలాపురం : ఎర్రగుడిపాడు గ్రామంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఉప మండలాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఆ కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ వారి డోర్లకు మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను అతికించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు.

**చెన్నూరులో..**

చెన్నూరు : మండలంలోని ఓబులంపల్లె గ్రామ సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని జోనల్ కో ఆర్డినేటర్ చల్లా మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు విరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలన్నారు. అలాగే చెన్నూరు టౌన్ ఆరవ వార్డులో ముదిరెడ్డి సుబ్బారెడ్డి, గోసుల చంద్రారెడ్డి, కల్లూరు శ్రీనివాసులురెడ్డి, గోదిన గంగాధర్, డాక్టర్ పిచ్చయ్య, సాధు కిశోర్, సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, మైనార్టీ కాలనీలో మండల కో ఆప్షన్ మెంబర్ వారిస్, హస్రత్, తూర్పు దళితవాడలో రమణ, శివాలపల్లిలో సర్పంచ్ ముమ్మడి సుదర్శన్‌రెడ్డి, సురేష్, కొండపేటలో సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ దుంప నాగిరెడ్డి, పీసీ కేశవరెడ్డి, కేఓఆర్ కాలనీ, బుడ్డాయిపల్లె, అరుంధతి నగర్, కొత్త గాంధీనగర్ కాలనీలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జీఎస్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించారు.

**వీరపునాయునిపల్లెలో..**

వీరపునాయునిపల్లె : మండలంలోని గంగిరెడ్డిపల్లె, ఉరుటూరు, వెల్దుర్తి, మొయిళ్లచెరువు గ్రామాల్లో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రఘునాథరెడ్డిలు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**ఎర్రగుంట్లలో..**

ఎర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో ఆయా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 16వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఎం .హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను అతికించారు . కార్యక్రమంలో ఆయా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**సింహాద్రిపురంలో..**

సింహాద్రిపురం : మండల పరిధిలోని లోమడ, కోవరం గుంటపల్లె, అంకాలమ్మగూడూరు, సుంకేసుల, గురిజాల గ్రామాలలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, హరినాథరెడ్డి, పవన్‌చంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డిలు హాజరై ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మనోహర్‌రెడ్డి, రాజబాబు, సర్పంచ్ శేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వల్లూరులో..**

వల్లూరు : మండలంలోని వల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించి ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం వారి అనుమతితో గృహాల తలుపులకు స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బాలచంద్ర, పార్టీ నేతలు ప్రవీణ్, కరుణాకర్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల సంక్షేమమే జగనన్న ఆశయం**

వేంపల్లె : ప్రజల సంక్షేమమే జగనన్న ఆశయమని వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ రవిశంకర్‌గౌడ్ తెలిపారు. బుధవారం 7వ సచివాలయ పరిధిలోని ఫిరమిడ్ నగర్ వీధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు వైఎస్సార్‌సీపీ పాలన తీరుపట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సల్మా, అంజి, రమేష్‌బాబు, ప్రసాద్‌రెడ్డి, కమతం రాజా, రాజగోపాల్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### అంత్యక్రియలకు ఆర్థికసాయం

చెన్నూరు : స్థానిక 8వ వార్డు శివాలయం వీధికి చెందిన బండెయ్య అనారోగ్యంతో బుధవారం మరణించారు. ఈ విషయాన్ని వైఎస్సార్‌సీపీ సోషల్‌మీడియా కో ఆర్డినేటర్ సత్యరాజు వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డికి చెందిన పోచిమరెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా మృతుని అంత్యక్రియలకు రూ.5 వేలు ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

### మజ్జిగ చలివేంద్రాలకు విశేష స్పందన

పులివెందుల టౌన్ : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు ఏర్పాటు చేసిన దివంగత డాక్టర్ ఇసీ గంగిరెడ్డి మజ్జిగ చలివేంద్రాలకు ప్రజల వద్ద నుంచి విశేష స్పందన లభిస్తోంది. పాదాచారులు, ప్రజలు, పాదాచారులకు వేసవి తాపం నుంచి ఈ మజ్జిగ చలివేంద్రాలు ఉపశమనం కలిగిస్తున్నాయి. పట్టణంలోని ముద్దనూరు రోడ్డు గాంధీ సర్కిల్ లో కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్, వైఎస్సార్ సర్కిల్‌లోని బస్టాప్ వద్ద కౌన్సిలర్ కోడి రమణలు మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేశారు.